తనిఖీలెక్కడ ?

● నగరంలో ఫైర్‌సేఫ్టీ లేని బిల్డింగ్‌లు, ● గోదాంలపై బల్దియా గప్‌చుప్

గుల్జార్ హౌస్ అగ్నిప్రమాదం వద్ద సహాయక చర్యలో పాల్గొన్న అగ్నిమాపక సిబ్బంది

సిటీబ్యూరో, మే 18 (నమస్తే తెలంగాణ) :వరుస అగ్నిప్రమాదాలు జరుగుతున్నా.. బల్దియా మొద్దునిద్ర వీడటం లేదు. అగ్నిమాపక శాఖ, హైడ్రా, పోలీస్ శాఖల సమన్వయంతో వాణిజ్య సముదాయాలపై స్పెషల్ డ్రైవ్ పెట్టాల్సిన అధికారులు.. నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. నగరం నలువైపులా దాదాపు 23వేలకు పైగా గోడౌన్లు ఉండగా, ఇందులో కనీసం 20 శాతం భవనాలకు కూడా ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు లేవన్న ఆరోపణలు ఉన్నాయి. వీటికి తోడు వాణిజ్య సముదాయాలులక్షల్లో ఉండగా, తనిఖీలు నిర్వహించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయి.

నాలుగు కేటగిరీల్లో..

గ్రేటర్‌లో వ్యాపారాలు జరుగుతున్న ప్రాంతాలను జీహెచ్ఎంసీ అధికారులు నాలుగు కేటగిరీలుగా విభజించారు. ఇందులో ఇండివిడ్యువల్ షాపులు ఉన్న వారిని మొదటి కేటగిరీలో చేర్చారు. వీరు రెండు స్మోక్ డిటెక్టర్లతో పాటు రెండు అగ్నిమాపక సిలిండర్లు అందుబాటులో ఉంచుకోవాలి. రెండో కేటగిరీలో గ్రూప్ ఆఫ్ బిజినెస్‌లు ఉన్నాయి. ఒకే బిల్డింగ్‌లో ఎక్కువ షాపులు ఉన్న వారు ఈ కేటగిరీ కిందికి వస్తారు. ఇందులో అందరూ కలిపి కామన్‌గా ఫైర్ సేఫ్టీ సిస్టమ్‌ను అమర్చుకోవాల్సి ఉంటుంది. మూడో కేటగిరీలో బిల్డింగ్ యాజమానులు తీసుకోవాల్సిన చర్యలు ఉన్నాయి. వీరు బిల్డింగ్‌లోని సెల్లార్లు క్లీన్ చేయడం, ఫైర్ ఎగ్జిట్ తదితరాలు ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది.నాలుగో కేటగిరీలో గోదాములు ఉన్నాయి. టింబర్ డిపోలు, వేస్ట్ పేపర్ గోదాములు ఈ కేటగిరీ కిందికి వస్తాయి.

గోదాములపై తనిఖీలేవీ?

16 నెలల కాలంలో అనేక గోదాములు అక్రమంగా వెలిసిన చర్యలు తీసుకోలేదు. ప్రమాదంగా జనావాసాల్లో వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న గోదాంలతో ప్రజలు కలవరానికి గురవుతున్నారు. అగ్గికి ఆజ్యం పోసే చెత్త వస్తువులు గోదాములు జనావాసాల్లోని తరలించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మొత్తం అనుమతి లేని గోదాములు సుమారు 8, 500వేల పైనే ఉన్నట్లు అంచనా.

ఈ పాపం ఎవరిదీ ?

(మొదటి పేజీ తరువాయి)

చనిపోవడం యావత్తు నగరాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టింది. ప్రధానంగా గుల్జార్ హౌస్ ఘటనలో పాపం ఎవ్వరిదీ? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇరుకైన భవనాలు, భవనంలో కింద వ్యాపారాలు, పైన నివాసాలు...మరోవైపు ఇసుక వేస్తే రాలనంత జనం వెరసి ఏదైన ప్రమాదం జరిగితే దాని తీవ్రత ఎంత ఉంటుందో గుల్జార్‌హౌస్ వంటి ఘటన మరోసారి నిరూపితమైంది.

ఎంతో ఘన చరిత్ర

గుల్జార్ హౌస్‌కు ఎంతో ఘన చరిత్ర ఉంది. ఇక్కడ ముత్యాలు, గోల్డ్, బట్టలు, ఇతర వస్తువులకు చాలా ఫేమస్..డిమాండ్‌కు తగ్గట్టుగా ఇక్కడ వ్యాపారస్తులు ఏళ్ల తరబడి ఉన్న భవనాలకు కనీస మరమ్మతులు చేయరు. అంతేకాకుండా ఇబ్బడిముబ్బడిగా భవనంలో మార్పులు చేస్తారు. జీ+1, జీ+2 అంతస్థుల భవనాలే ఎక్కువగా ఉంటాయి. రెసిడెన్షియల్‌కు, కమర్షియల్‌లకు కానీ అనుమతులు తీసుకోరు. పాత భవనాలు ఐనప్పటికీ బిల్డింగ్ సామర్థ్య పరీక్షలు ఉండవు, కనీసం సెట్‌బ్యాక్‌లు, ఫైర్ ఎగ్జిట్‌లు లాంటివి అసలే పట్టవు. ఫలితంగా గుల్జార్‌హౌస్ వందల సంఖ్యలో వాణిజ్య వ్యాపారం సాగిస్తున్నారు. చిన్న స్థలాల్లోనే కమర్షియల్ కాంప్లెక్స్‌లు కట్టేయడంతో ఏదైన ప్రమాదాలు జరిగితే లోపలున్న వారు తప్పించుకుని బయటకు వెచ్చే అవకాశాలు తక్కువ. అందుకే ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఆదివారం జరిగిన గుల్జార్‌హౌస్ వద్ద జరిగిన ఘటనలో ముత్యాలు అమ్మే షాపులుంటే మిగిలిన రెండో అంతస్తుల్లో నివాసముంటున్నారు. షాపులను ఈ మధ్య చెక్కతో ఇంటీరియల్ డిజైన్లు చేయించినట్లు స్థానికులు తెలిపారు. షార్ట్ సర్క్యూట్‌తో మొదలైన ప్రమాదం ఇంటీరియర్స్ అంటుకుని మంటలు వ్యాపించి ప్రమాద తీవ్రతను పెంచింది. గ్రౌండ్‌ఫ్లోర్ పైన ఉన్న రెండు అంతస్తులకు చేరుకునే మెట్ల కేవలం మూడు అడుగుల వెడల్పు మాత్రమే ఉండడం, ఒక మనిషి వెళ్తే మరో మనిషి వెళ్లలేని దుస్థితిలో ఇక్కడ చాలా షాపుల్లో నెలకొన్నాయి. వందల సంఖ్యల్లో ఉన్న కమర్షియల్ కాంప్లెక్స్‌లపై ఆయా ప్రభుత్వ శాఖలు స్పందించి ముందస్తు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. కండ్ల ముందు నిబంధనలు ఉల్లంఘిస్తున్న జీహెచ్ఎంసీ పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు.

ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకుంటున్న మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్

పేలిన డీజిల్ ట్యాంక్..తప్పిన ప్రమాదం

సిటీబ్యూరో/చర్లపల్లి, మే 18 (నమస్తే తెలంగాణ): చర్లపల్లి పారిశ్రామిక వాడలో డీజిల్ ట్యాంక్ పేలడంతో ఒక్కసారిగా ఆ ప్రాంతం ఉలిక్కిపడింది. చర్లపల్లి పారిశ్రామిక వాడలో ఐఓసీఎల్ సమీపంలో రెండు నెలలుగా మాజీ భవాని ట్రాన్స్‌పోర్టుకు సంబంధించిన ఒక ట్యాంకర్ నిలిపి ఉంది. ఈ ట్యాంకర్ విక్రయానికి మార్కెట్లో పెట్టడంతో దానిని కొనేందుకు మదనపల్లికి చెందిన రవిగౌడ్ అతడి క్లీనర్ ఫెరోజ్‌ఖాన్‌లు ఆదివారం అక్కడకు వచ్చారు. లారీని ట్రాయల్ రన్ చేసేందుకు ప్రయత్నించడంతో లారీ డీజిల్ ట్యాంక్ పేలి భారీ శబ్దం వచ్చింది. వెంటనే లారీలో ఉన్న వాళ్లు కిందకు దూకి..స్థానికులు, అగ్నిమాపక శాఖ సిబ్బంది సహకారంతో మంటలను ఆర్పేశారు. ప్రమాదం జరిగిన వాహనానికి సమీపంలోనే సిలిండర్ల లారీ కూడా ఉంది. పెను ప్రమాదం తప్పడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 306 మంది పట్టివేత

సిటీబ్యూరో, మే 18 (నమస్తే తెలంగాణ): మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న 306మంది వాహనదారులను సైబరాబాద్ పోలీసులు శనివారం రాత్రి పట్టుకున్నారు. పట్టుబడిన వాహనదారుల్లో 246మంది ద్విచక్రవాహనదారులే ఉండటం గమనార్హం. కాగా 9 మంది త్రి చక్రవాహనదారులు, 50 మంది నాలుగు చక్రాల వాహనదారులు, ఒకరు భారీ వాహనదారుడు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. బ్రీత్ ఎనలైజర్ పరీక్షల్లో బీఏసీ రేంజింగ్ 35ఎం జీ/100ఎంఎల్ నుంచి 200ఎంజీ/100ఎంఎల్ మధ్యన 274మందికి, 200ఎంజీ/100ఎంఎల్ నుంచి 300ఎంజీ/100ఎంఎల్ మధ్య 26 మందికి, 301ఎంజీ/100ఎంఎల్ నుంచి 500ఎంజీ/100ఎంఎల్ మధ్య ఆరుగురికి బీఏసీ రేంజ్ ఉన్నట్లు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

కల్తీ కల్లు తాగి ప్లాట్‌ఫారంపై పడి..

కాచిగూడ, మే 18: కల్తీ కల్లు తాగి పుటోవర్ బ్రిడ్జి నుంచి ప్రమాదవశాత్తు ప్లాట్ ఫారంపై పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. హెడ్ కానిస్టేబుల్ చిమ్నా నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి (35)కల్తీ కల్లు తాగి శనివారం అర్ధరాత్రి ఉందానగర్ రైల్వే స్టేషన్ పుటోవర్ బ్రిడ్జిపై నుంచి ప్లాట్ ఫారం-5 లో పడి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా మార్చూరికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వ్యక్తి అరెస్ట్

బంజారాహిల్స్, మే 18: యువతితో అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా ప్రేమించాలి అంటూ వేధిస్తున్నవ్యక్తిని ఫిలిం నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే. ఒడిశా కు చెందిన వికాస్ గడాయ్ కొంతకాలంగా అపోలో ఆసుపత్రిలో హౌస్ కీపింగ్ పనిచేస్తున్నాడు. అక్కడే పనిచేస్తున్న ఓ యువతిని వెంటపడి వేధిస్తున్నాడు. రోజూ ఇంటికి వెళ్తున్న సమయంలో ప్రేమించాలి అంటూ ఇబ్బంది పెడుతున్నాడు. . దీంతో బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన ఫిలిం నగర్ పోలీసులు నిందితుడిని ఆదివారం అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు.

గ్రేటర్‌లో పలు చోట్ల వర్షం

సిటీబ్యూరో, మే 18 (నమస్తే తెలంగాణ): ఉపరితల ద్రోణి ప్రభావంతో గ్రేటర్‌లో పలు చోట్ల తేలికపాటి వర్షం కురిసింది. ఆదివారం రాత్రి 9గంటల వరకు నగరంలోని గచ్చిబౌలిలో 2.2సెం.మీలు, చందానగర్‌లో 1.78 సెం.మీలు, లింగంపల్లిలో 1.60 సెం.మీలు, మియాపూర్‌లో 1.18 సెం. మీలు, సెంట్రల్ యూనివర్సిటీలో 1.0సెం. మీల చొప్పున వర్షపాతం నమోదైనట్లు టీజీడీపీఎస్ అధికారులు వెల్లడించారు. కాగా ద్రోణి కారణంగా రాగల మరో రెండు రోజులు గ్రేటర్‌లోని పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వానలు కురిసే అవకాశాలున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. నగరంలో ఉదయం నుంచి రాత్రి వరకు గరిష్ఠ ఉష్ణోగ్రతలు 36.6డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 25.7డిగ్రీలు, గాలిలో తేమ 57శాతంగా నమోదైనట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BUSINESS OFFER

★Wanted Investor for Gents Hair Cutting Saloon Business at Hyderabad. Good Returns. **Contact: 7075526841, 7075519740.** NT-342951

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-325317

OLD AGE HOME

★వృద్ధులు, NRI's లగ్జరీ రూమ్స్, లిఫ్ట్ @ మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్నవారికి 24/7 మెడికల్. ఉప్పల్ & చీర్యాల్ X రోడ్. మీన్స్ హోమ్స్, భో, వ. 7981467036, 9391039990, 6281125552. NT-336499

PLOT FOR SALE

★అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే AIIMS హాస్పిటల్, బీబీ నగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877. NT-336360

★రియల్ ఎస్టేట్ చరిత్రలో మొదటిసారి నెలకు 2% పేమెంట్ చెల్లించడం ద్వారా DTCP & RERA approved విల్లా ప్లాట్లను సొంతం చేసుకోండి... 6304274859. NT-325315

★15 days Emi 2900 Dtcp 5500 per sqyard near Hyderabad international airport near Shadnagar.111 Sqyards 4 lakhs pay 70 & Registration bank loan 8978181683 NT-330891

★3 వేల నుండి 16 వేల వరకు గజం, HMDA & RERA అప్రూవ్డ్ & GP Plots (LRS) కలవు వరంగల్ హైవే, విజయవాడ సాగర్ హైవేలలో ఓపెన్ ప్లాట్లు 70% లోన్ & EMI తో కలవు. ఫోన్: 8109994456 NT-325330

HMDA PLOTS

★Foxconn Estates @ ఎలిమినేడు కొంగర కలాన్ దగ్గర Rs. 13,500/- Sq.Yd., ORR Exit No.10 బండరావిరాల, Rs. 22,000/- Sq.Yd., ఆ॥డె॥ స్పాట్ రిజి॥. ఫోన్: **8464919899** NT-343034

LAND FOR SALE

★4.5, 3.5, 1 మరియు 0.5 ఎకరాల వ్యవసాయ భూమి (బోర్‌వెల్ కలదు). షాబాద్ (మం), రంగారెడ్డి (డిస్ట్రిక్ట్) నందు అమ్మకానికి కలదు (క్లియర్ టైటిల్). Ph: 9014202792. NT-336494

FLATS FOR SALE

★Jodimetal Narapally Ultra Affordable 2 BHK Flat 846 Sft for 28 Lakhs only 2 Flats Left Ready to occupy, Including Amenities. Ph: 9381207529 NT-2155

HOUSE FOR SALE

★రూ. 47,00,000/-లకే ఇండిపెండెంట్ హౌస్ HMDA, RERA, విజయవాడ హైవే & సాగర్ హైవే, ఇబ్రహీంపట్నం ఫ్యూచర్ సిటీ, బ్యాంక్ లోన్. Ph: 6303493745. NT-325253

★SEMI COMMERCIAL HOUSE 200 SYDS, EAST, 10+YEARS, G+1, 3000SFT # SUNCITY BANDLAGUDA JAGIR, 10 mnts-Gachibowli PRICE 3CR #BANK LOAN, 9951710980, 7702104140 NT-325257

★Villas for Sale. Tukkuguda main road. Ready to occupy.. 4 BHK, home theatre, 250 Sqyds, 3718 sft.. Rs. 9999 per sft. (S.pool, club house, car charging station. Badmintion court: 9182757179 NT-342956

WANTED

★HMDA & DTCP & అపార్ట్‌మెంట్స్ & ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు అనుభవం కలిగిన SMMS/AGMS/DGMS/GMS కావలెను. 7981217883. NT-325306

★Urgent Requirement for Telecallers (F) - 20 No's for Degree College, Location: Dilsukhnagar, Hyd., Sal: 10,000 - 15,000, Qual: Any Degree. Ph: 7416531219, 9908498143. NT-325254

★Vacancy for the post of Headmistress at Air Force School Hakimpet (Primary School). Check mandatory qualification on www.afschoolhak.blogspot.com. Resume with certificates to be sent on (afschoolhakimpet@gmail.com). Last date-05 June 2025. Contact:-8500400512. NT-6514

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సంప్రదించిన వెంటనే "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, 19-1-483, 1st & 2 Arunapuram, Rd. No.12, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

బంజారాహిల్స్ : 9182777805 | ఉప్పల్, తార్నాక : 9182777209 | అమీర్‌పేట్, పెద్దపల్లి : 9182777126
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125 | L.B.నగర్, వనస్థలిపురం : 9182777808 | బి.ఎన్.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

పోలీసుల అదుపులో బంగ్లాదేశీయులు..?

సిటీబ్యూరో, మే 18 (నమస్తే తెలంగాణ): శివారుల్లో అక్రమంగా తిష్టవేసిన విదేశీయులపై రాచకొండ పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇందులో భాగంగా కొందరు బంగ్లాదేశీయులను గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. శివారులోని పహాడీషరీఫ్, బాలాపూర్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో వేలాది మంది రోహింగ్యాలు శరణార్థులుగా వచ్చి ఉంటున్నారు. వీళ్లతో పాటు అక్రమంగా వచ్చి ఇంకా ఎంతమంది ఉంటున్నారనే విషయంలో రాచకొండ పోలీసులు నిఘా పెట్టారు. దీంతో పాటు కమిషనరేట్ పరిధిలోని మల్కాజిగిరి, జవహర్‌నగర్, ఉప్పల్, అబ్దుల్లాపూర్‌మెట్, ఇబ్రహీంపట్నం వంటి ప్రాంతాల్లో పశ్చిమ బెంగాల్, బీహార్, యూపీల నుంచి వచ్చిన వలస కార్మికులు చాలా మంది ఉన్నారు. బంగ్లాదేశ్ నుంచి కూడా కొందరు అక్రమంగా దేశంలోకి చొరబడి పశ్చిమబెంగాల్ చిరునామాతో పనిచేస్తున్న వారు కూడా అప్పుడప్పుడు పట్టుబడుతున్నారు. జవహర్ నగర్ ప్రాంతంలో ఉన్న కొంత మందిని రాచకొండ పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. బాలాజీనగర్ ప్రాంతంలో 2021 నుంచి కొంత మంది ఆ ప్రాంతంలోనే ఉంటున్నారని పోలీసుల విచారణలో బయటపడింది. అదుపులో తీసుకున్న వారికి ఆధార్ కార్డులున్నాయా? ఇతరత్ర ఏమైనా గుర్తింపు కార్డులు పొందారా? ఎవరు వీళ్లకు ఆశ్రయమిచ్చారు, ఎలా వచ్చారు అనే అంశాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

ప్రేమ పేరుతో యువకుడి వేధింపులు

బాలిక ఆత్మహత్య

శంషాబాద్ రూరల్, మే 18 : ప్రేమ పేరుతో బాలికను వేధింపులకు గురి చేయడంతో బాలిక ఆత్మహత్య చేసుకున్న ఘటన శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పెద్దతూప్ర గ్రామానికి చెందిన తెలుగమల్ల రవి అదే గ్రామానికి చెందిన బాలికను ప్రేమ పేరుతో లోబరుచుకొని మూడు రోజు క్రితం అమ్మాయిని తీసుకొని బయటికి వెళ్లిపోయాడు. దీంతో కుటుంబ సభ్యులు శంషాబాద్‌రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న యువకుడు బాలికను గత శనివారం గ్రామంలో వదిలి వెళ్లిపోయా డు. ఇంటికి వచ్చిన బాలిక అదే రోజు రాత్రి పది గంటల సమయంలో ఇంట్లోనే ఉరివేసుకొని మృతి చెందినట్లు తెలిపారు. పోలీసులు రవిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

నిందితుడు రవి

హత్య కేసులో నలుగురు నిందితుల అరెస్ట్

మెహదీపట్నం మే 18: పట్ట పగలు అందరూ చూస్తుండగానే ఓ యువకుడిని దారుణంగా హత్య చేసిన నలుగురిని అరెస్ట్ చేశారు. ఈ సంఘటనకు సంబంధించి ఇన్‌స్పెక్టర్ నారాయణరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 15న నాంపల్లి నిలోఫర్ ఆస్పత్రి సమీపంలో మహమ్మద్ అయాన్ ఖురేషి (21) అను యువకుడిని నలుగురు వ్యక్తులు కత్తులతో పొడిచి దారుణంగా హత్య చేసి పారిపోయారు. విచారణ చేపట్టిన నాంపల్లి పోలీసులు శనివారం రాత్రి ఈ సంఘటన బాధ్యులను నిందితులను పట్టుకున్నారు. ముషీరాబాద్ ప్రాంతానికి చెందిన సయ్యద్ మహ్మద్ ఖాద్రి, మహమ్మద్ అస్లాం, ఎండీ సిద్ధిక్ అహ్మద్, సయ్యద్ మజీద్ ఖాద్రిలు నాంపల్లి లో ఉన్న జువైనల్ కోర్టు సమీపంలో ఖురేషిని కత్తులతో పొడిచి హత్య చేశారు. 2020 సంవత్సరంలో అ యాన్ ఖురేషి తన బావ మునావర్‌ను హ త్య చేశాడు. ప్రతీకారంగా సోదరులు అయా న్ ఖురేషిని చంపేశారు. నలుగురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

పని మనిషిగా చేరి.. ఇంటికి కన్నం వేసి..

మియాపూర్, మే 18: ఇంట్లో పని మనిషిగా చేరిన మహిళ అదే ఇంటికి కన్నం వేసి నగలు తస్కరించిన ఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. మియాపూర్ పోలీసుల వివరాల ప్రకారం... మైత్రీనగర్ జనప్రియ ఫేస్ 3 లో కృష్ణ కార్తీక్ నివాసం ఉంటూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. వీరి నివాసంలో బయమ్మ అలియాస్ లక్ష్మి అనే మహిళ గడచిన పది వారాలుగా పనిచేస్తున్నది. యజమాని ఇంట్లో లేని సమయంలో బీరువాలోంచి సదరు మహిళ 90 గ్రాముల విలువైన బంగారు నగలతో పాటు 77 గ్రాముల వెండి వస్తువులను దొంగిలించింది. దీనిపై బాధితుడు మియాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దొంగిలించిన నగలను నారాయణఖేడ్ లో విక్రయించేందుకు వెళ్లగా సమాచారం అందుకున్న పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఆమె వద్ద నుంచి బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకొని మహిళను రిమాండ్‌కు తరలించారు .

నగలు స్వాధీనం చేసుకున్న పోలీసులు

బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వసూలు

వెంగళరావునగర్, మే 18 : నిర్మాణంలో ఉన్న భవన యజమానురాలిని కొందరు దుండగులు బెదిరించి బ్లాక్ మెయిల్ చేసిన ఘటన మధురానగర్ జరిగింది. పోలీసుల కథనం ప్రకారం ముషీరాబాద్ కు చెందిన శ్రీదేవికి రహ్మత్ నగర్ లో తనకున్న స్థలంలో ఇంటిని నిర్మించుకుంటుంది. ఇక్కడ ఇల్లు కట్టుకోవాలంటే మేం అడిగినంత డబ్బు ఇవ్వాలని రూ.15 లక్షలు ఇవ్వాల్సిందేనని అదే ప్రాంతానికి చెందిన రమేశ్, శ్రీనివాస్, సతీశ్, నర్సింగ్ పట్టుబట్టారు. లేదంటే 30 గజాల స్థలాన్ని ఉచితంగా రాసివ్వాలని డిమాండ్ చేశారు. అది కాకుంటే 180 గజాల స్థలాన్ని 10 ఏండ్ల కాలానికి లీజ్ కు ఇవ్వాలని.. లేకుంటే బల్దియా అధికారులకు ఫిర్యాదు చేసి కూల్చి వేయిస్తామని బెదిరించారు. అంత ఇవ్వలేనని చివరకు రూ.2 లక్షలు వారికి ముట్టజెప్పింది. మరికొంత డబ్బు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీహెచ్ ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేశారు. బల్దియా అధికారులు ఆ వృద్ధురాలి ఇంటి షటర్లతో పాటు స్లాబ్ ను కూల్చివేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గాంధీ అలుమ్నీ మాజీ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి మృతి

బన్సీలాల్ పేట్, మే 18 : గాంధీ వైద్య కళాశాల అలుమ్నీ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు డాక్టర్ ప్రతాప్‌రెడ్డి (75) మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఇండో అమెరికన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం కన్నుమూశారు. గాంధీ మెడికల్ కాలేజీ 1967 బ్యాచ్‌కు చెందిన ప్రతాప్‌రెడ్డి స్టూడెంట్ యూనియన్ లీడర్‌గా పలు పదవులు నిర్వహించారు. అనంతరం గాంధీ అలుమ్నీ అసోషియేషన్ అధ్యక్షుడిగా, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా సమర్థవంతమైన సేవలు అందించారు. గాంధీ అ లుమ్నీ భవనంలో సో మవారం ఉదయం గాంధీ వైద్యుల సందర్శనార్థం ప్రతాప్‌రెడ్డి పార్థివదేహాన్ని ఉంచిన అనంతరం వైద్య విద్యార్థుల పరిశోధనల నిమిత్తం వైద్య కళాశాలకు ఆయన పార్థివ దేహాన్ని అప్పగించనున్నట్లు గాంధీ అలుమ్నీ అసోషియేషన్ అధ్యక్షుడు డాక్టర్ జీ.ఆర్. లింగమూర్తి తెలిపారు.

భారీగా విదేశీ మద్యం పట్టివేత

సిటీబ్యూరో/ మెహిదీపట్నం, మే 18 (నమస్తే తెలంగాణ): నిబంధనలకు విరుద్ధంగా విదేశీ మద్యం రవాణా చేస్తున్న ఇద్దరు నిందితులను ఆ బ్కారీ ఎస్‌టీఎఫ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి రూ.3.60లక్షల విలువ చేసే విదేశీ మద్యంతో పాటు కారు, రెండు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ఎస్‌టీఎఫ్ ఈఎస్ అంజిరెడ్డి క థనం ప్రకారం..ఈ కేసులో శ్రీకుమార్ అగ్రవాల్, రోహిత్ కుమార్ అక్రమ మార్గంలో విదేశీ మద్యాన్ని సేకరించి నగరంలో పరిచయం ఉన్నవారికి విక్రయిస్తుంటారు. ఈ మేరకు సమాచారం అందుకున్న ఎస్‌టీఎఫ్ పోలీసులు ఆదివారం నగరంలోని బిర్లా మందిర్, ఆదర్శ్‌నగర్ మీదుగా కారులో వెళ్తున్న నిందితులను ఆపి తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో పెద్ద ఎత్తున విదేశీ మద్యం బయటపడింది. దీంతో నిందితులిద్దరిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి 52విదేశీ మద్యం బాటిళ్లు, కారు, రెండు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. మరో ముగ్గురిపై కేసు నమోదుచేసి, నాంపల్లి ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు.

పోలీసుల అదుపులో నిందితులు

పునరాలోచన చేసేనా. ?

మెట్రో టికెట్ల ధరలను తగ్గించాలని ఒత్తిడి

ప్రభుత్వం సమీక్షిస్తుందంటూ మంత్రి పొన్నం వ్యాఖ్యలు

సిటీబ్యూరో, మే 18(నమస్తే తెలంగాణ) : నగరంలో మెట్రో చార్జీలను ఏకపక్షంగా పెంచిన ఎల్ అండ్ టీ పునరాలోచన చేయాల్సి ఉన్నది. ఓ వైపు పార్కింగ్ చార్జీలు, మరోవైపు కనీస వసతులను పొందేందుకు కూడా చార్జీలు వసూలు చేయడంతోపాటు, తాజాగా టికెట్‌పై 20శాతం పెంపు ప్రయాణికులకు భారంగా మారుతోంది. ఈ క్రమంలో టికెట్ల ధరలను పెంచడంపై ప్రతిపక్షాలు, ప్రయాణికులు తప్పుపడుతుండగా... రాష్ట్ర సర్కారు కూడా సమీక్షిస్తుందని, అవసరమైతే జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా స్వయంగా లేఖ రాస్తానంటూ పొన్నం ప్రభాకర్ ప్రకటించడం.. ఎల్ అండ్ టీ సంస్థపై ఒత్తిడి పెరుగుతున్నది. ఈ క్రమంలో నష్టాల పేరిట ప్రయాణికులపై టికెట్ భారాన్ని పెంచడాన్ని సర్వత్రా విభేదిస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం కూడా మెట్రో చార్జీల భారాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాల్సిన పరిస్థితులు వస్తున్నాయి.

సర్కార్ నిర్లక్ష్యంతోనే అగ్నిప్రమాదం

మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, అబ్బాస్

అబిడ్స్ మే 18: ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే గుల్జార్ హౌస్ లో ఏసీ షార్ట్ సర్క్యూట్ కారణంగా 17 మంది చనిపోవడం ఆందోళన కలిగిస్తున్నదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎండీ అబ్బాస్ హైదరాబాద్ సౌత్ జిల్లా ప్రతినిధి బృందం తో కలిసి ఘటన జరిగిన ప్రాంతాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా స్థానికులను కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కృష్ణ జ్యువెల్లరీ దుకాణ నివాసం లో ఘటన జరిగిన వెంటనే అత్యాధునిక ఎమర్జెన్సీ సౌకర్యాలు కలిగిన సామగ్రితో సిబ్బంది సకా